RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY


గురువారం 09 అక్టోబర్ 2025

quicktodaynews.com



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



**మేడ్చల్ ఇంచార్జ్, ఎర్ర శ్రీహరి, అక్టోబర్ 08 (క్విక్ టుడే న్యూస్)**

రాష్ట్ర కేబుల్ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కూతురు అనుషారెడ్డి,శ్రీకాంత్ రెడ్డిల,వివాహ ఉత్సవం అంతాయిపల్లి లోని యస్ యన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లోఅంగరంగవైభవంగానిర్వహించారు.ఈ వివాహ వేడుకకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించి,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపినారు.మహేందర్ రెడ్డి ,తో పాటు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జిల్లాయూత్కాంగ్రెస్కార్యదర్శి కోలన్ బాల్ రెడ్డి, నాయకులు భరత్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## బీసీలకు హైకోర్టు తీర్పు అనుకూలమా, బీసీల ఆశాభావం



**వేములవాడ అక్టోబర్ 08క్విక్ టుడే న్యూస్)**

వేములవాడ పట్టణంలోని, రెండవ బైపాస్ రోడ్డులో, ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన, బిసి సాధికారత సంఘం కార్యాలయంలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో, ఈరోజు బిసిల ముఖ్య నేతల సమావేశం జరిగినది. ఇట్టి సమావేశంలో పొలాస నరేందర్, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, అఖిలపక్షం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, బీసీలకు స్థానిక ఎన్నికలలో విద్య ,ఉపాధి ఉద్యోగాలలో 42 శాతం, రిజర్వేషన్లు కల్పిస్తూ గవర్నర్ ,రాష్ట్రపతికి కేంద్రం ఆమోదంకై పంపిన రెండు బీసీ బిల్లులు, పెండింగ్లో పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2011 లో రిజర్వేషన్లు మొత్తం 50% మించరాదని తీర్పు ఉన్నందున బీసీ జనాభా 56.33 శాతానికి పెరిగిన దృశ్య, సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పరిమితిని పెంచుతూ జీవో 9 ద్వారా ,ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఆయన అన్నారు .ప్రభుత్వం జీవో 9 ద్వారా బీసీలకు స్థానిక ఎన్నికలలో ,కల్పించిన 42 శాతం రిజర్వేషన్లు చెల్లుబాటు కావద్దని, కొందరు వ్యతిరేకులు హైకోర్టును ,సుప్రీంకోర్టును ఆశ్రయించి అడ్డుపడ్డారని ఆయన అన్నారు .ఈరోజు హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై న్యాయమూర్తులు విచారణ జరిపి, మళ్లీ రేపు విచారణ జరుగుతుందని ,కోర్టువర్గాలు తెలిపాయని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లు రేపు విచారణలో మాకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న, ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నానని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ కులగరణ సర్వేలో, బీసీల జనాభా 56.33% తేలినందున, అసెంబ్లీలో రాజకీయాలకు అతీతంగా అఖిలపక్షం ఏకగ్రీవంగా 42% బీసీ రిజర్వేషన్లకు, ఆమోదం తెలుపుతుందన్న విశ్వాసం ఉందని ఆయన అన్నారు. ఇట్టి సమావేశంలో బిసి సంఘం జిల్లా నేతలు మారం కుమార్, తూప్కారి సత్తయ్య ,ఉయ్యాల భూమయ్య ,సిహెచ్ రామస్వామి గౌడ్ ,ఎట్టెం సాయి కృష్ణ ,పిప్పరి సంతోష్, బుర్ర శీను, కోసం రాజు, ఉయ్యాల సత్తయ్య, కొప్పుల స్వామి, ముద్రకోల నరసయ్య, మరియు మండల ,గ్రామాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్. బిజెపి ప్రోద్బలంతోనే సిజేఐ పై దాడి

### కెవిపిఎస్.

**మహబూబాబాద్ అక్టోబర్ 8క్విక్ టుడే న్యూస్)**



మహబూబాబాద్ జిల్లాలో బుధవారం కొరవి మండలం రాజోలు గ్రామంలో కెవిపిఎస్ 28వ ఆవిర్భావాల వారోత్సవాల ముగింపు సందర్భంగా జెండా ఎగరేసిన గోపి రాఘవులు నల్ల వెంకటయ్యలు అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు.ఆర్ఎస్ఎస్ బిజెపి ఇటీవల కాలంలో దేశ యువతలో నింపుతున్న విద్వేషాల ఫలితంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి ప్రయత్నించారని ఈ దాడికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రధాని మోడీ పూర్తి బాధ్యత వహించాలని కెవిపిఎస్ మహబూబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఆర్ఎస్ఎస్ ముసుగులో న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడ్డాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు.దళితుడు ఉండడాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 ఏండ్ల వేడుకలు జస్టిస్ గవాయి తల్లిని ఆహ్వానించగా ఆమె తిరస్కరించి నందుకు అలాగే యూపీలో బిజెపి సర్కార్ బుల్డోజర్లతో కూల్చివేస్తుంటే జస్టిస్ గవాయి బుల్డోజర్ న్యాయం చెల్లదని రాజ్యాంగ న్యాయం చెల్లుతుందని తీర్పు నివ్వడం మరికొన్ని తీర్పుల కారణంగా ఆర్ఎస్ఎస్ బిజెపి కక్షపెంచుకొని దాడి చేశాయని అన్నారు. సనాతన ధర్మాన్ని అడ్డుకునే అందరినీ ప్రతి ఘటిస్తామని న్యాయవాది రాకేష్ కిషోర్ అంటున్నాడు అంటే దాని వెనకాల ఆర్ఎస్ఎస్ కుట్ర దాగి ఉందని తెలిపారు ఈ దాడిని ప్రధాని ఖండించడమే కాదు పూర్తి బాధ్యత వహించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు తొ పాటు బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దుచేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలు దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని రామ్మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి /రాయల మనోహర్గోపి రామ్మూర్తి గొల్లపల్లి బిక్షపతి గొల్లపల్లి కృష్ణ నల్ల శంకర్ బూర్గుల శ్రీను బూర్గుల నాగరాజు నల్ల బిక్షం కొమ్ము మంజుల యాదమ్మ గోపి సృజన తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మాడుగులపల్లి అక్టోబర్ 08(క్విక్ టుడే న్యూస్)**

మాడుగులపల్లి మండల పరిధిలోని గారకుంటపాలెం, గ్రామంలో బుధవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐకెపి కొనుగోలు కేంద్రంను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా గుర్రప్ప గూడెం, ఆగా మోత్కూర్ చిరుమర్తి,పాములపాడు గ్రామాలలో డిపిఎం సోమయ్య, మండల ఏపిఎం మధుసూదన్ లు కలిసి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకానికి అప్పజెప్పి నష్టపో తున్నారనే భావనతో ప్రభుత్వమే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రైతుల నుండి నేరుగ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు కూడా సంఘాలకు సహకరిస్తూ తన వ్యవసాయ భూమిలో కోసినటువంటి పంటను నాణ్యతగా పచ్చి తాలు లేకుండా చూసుకుని ఐకేపీ సెంటర్లకు తీసుకువస్తే సెంటర్లు నిర్వహిస్తున్నటువంటి సంఘా సభ్యులు ధాన్యం మ్యాచర్ను బట్టి వెంటనే కాంటాలు వేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం గ్రేడ్ ఏ రకానికి 2389, సాధారణ రకానికి 2369 గా ప్రభుత్వం నిర్ణయించిందని సన్నాలకు క్వాంటకు 500 బోనసు కూడా అందిస్తుం దని,రైతులు ఇది గ్రహించి సంఘాలకు సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరోజ పావని, ఇన్చార్జ్ ఎంపీడీవో సంగీత, శివరాం కుమా ర్,సీసీలు రమణ,ప్రసాద్, నాకు పెట్టినా వాసంఘ అధ్యక్షులు సోమయ్య, సావిత్రమ్మ, రేణుక,అనిత, సలోమి,సరిత లక్ష్మిరెడ్డి ,మహేం దర్, జాన్నయ్య, పాల్గొన్నారు



## సిజెఐపై దాడి దళిత సంఘాల ఆగ్రహం

### మోర్తాడ్లో అంబేద్కర్ యువజన సంఘాల ధర్నా

**నిజామాబాద్ బ్యూరో అక్టోబర్ 8(క్విక్ టుడే న్యూస్)**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి ఘటనపై మోర్తాడ్ మండలంలో దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎన్.హెచ్%-%63.వ జాతీయ రహదారి పై అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన అడ్వకేట్ ముసుగులో మతోన్మాది రాకేష్ కిషోర్ను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు యువజన సంఘం నాయకులు మల్లూరి రాజారాం మాట్లాడుతూ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై బూట్లు విసరడం కేవలం వ్యక్తిగత అవమానం కాదు.ఇది దేశ రాజ్యాంగంపై, దళిత బహుజన సమాజంపై బూట్లు విసిరినట్లే. రాజ్యాంగ రక్షకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆత్మను అవమానపరిచిన ఘటన ఇది, అని విమర్శించారు. జర్నలిస్టు లంకేష్ను హత్య చేసినప్పుడు ప్రభుత్వం మౌనం పాటించింది. నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరిగినా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు.ఇది బిజెపి,ఆర్ఎస్ఎస్ మనువాదుల కుట్రలో భాగం.ఒక దళితుడు దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉండటం వీరికి సహించలేకపోతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు ఎదురుదెబ్బ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజారాం మరింతగా మాట్లాడుతూ న్యాయమూర్తిపై దాడి అంటే న్యాయంపైనే దాడి చేసినట్లే. రాజ్యాంగాన్ని రద్దు చేసి సనాతన ధర్మాన్ని రుద్దే ప్రయత్నం జరుగుతోంది. ఈ ఘటన దళిత బహుజన సమాజాన్ని భయపెట్టడానికి చేసిన కుట్ర. కానీ రాజ్యాంగం కోసం పోరాడే బహుజనులు వెనక్కి తగ్గరని, భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని కఠినంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాలు, దళిత సంఘాల అలిండియ అంభేత్కర్ యువజన సంఘం ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నీటి సమస్యను పరిష్కరించిన నవీన్ గుప్తా

### సొంత నిధులు 80 వేల రూపాయలతో రెండు కొత్త బోరు మోటర్ సెట్లు

### శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

**శివ్వంపేట, అక్టోబర్ 8క్విక్ టుడే న్యూస్)**



శివ్వంపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్ లైన్ కెనాల్ లో (కాలువ) పగిలిపోయి గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు నిలిచిపోయాయి. పైపులైన్ కాలువలో ఉన్నందున వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన మరమ్మతులకు సాధ్యం



కావడం లేనందున. శివ్వంపేట గ్రామపంచాయతీలో గత పాలకుల నిర్లక్ష్యం మూలాన ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవలసిన బోరు మోటర్లు పైపులైన్లు లేనందున శివ్వంపేట మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, బుధవారం నాడు సొంత నిధులతో సుమారు ఎనభై వేల రూపాయలు వెచ్చించి బురద బాటలో గల బోరుకు (7.5) నూతన మోటారు, పది స్టేజీల పంపు, స్టార్టర్, కేబుల్ వైర్ సమకూర్చారు. ఎస్సీ కాలనీలో గల బోరులో మోటారు , పంపు, కేబుల్ వైరు, స్టార్టర్ పూర్తిగా చెడిపోయినందున.
ఎస్సీ కాలనీలో కూడా నూతన (1.5) మోటార్ సెట్, కేబుల్ వైరు , స్టార్టర్ సమకూర్చారు.
నవీన్ గుప్తా, ఆదేశానుసారం రెండు మోటార్ పంపుసెట్లను పిఎన్జి యువసేన సభ్యులు దగ్గరుండి రెండు మోటార్ సెట్లను బిగింపజేశారు. గ్రామ ప్రజల నీటి సమస్యను తెలుసుకొని తన సొంత నిధులతో నూతన మోటర్లు సమకూర్చి, ఇబ్బంది తీర్చిన నవీన్ గుప్తాకు శివ్వంపేట గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు, పిఎన్జి యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.